క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

సాక్షి, భీమవరం: డ్వాక్రా యానిమేటర్లు, ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భీమవరం కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.అజయ్‌కుమారి మాట్లాడుతూ ఎంతో సేవ చేస్తున్న యానిమేటర్లు, ఆర్పీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏఓకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమలో డి.కళ్యాణి, ఎం.ఆంజనేయులు, గోవిందమ్మ, పద్మావతి, ఝాన్సీ, కళ్యాణ జ్యోతి పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి



భీమవరంలో టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

సాక్షి, భీమవరం: పట్టణంలో 82 ఎకరాల్లో నిర్మిస్తున్న టిడ్కో ఇళ్లను వెంటనే పేదలకు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం టిడ్కో ఇళ్లను సీపీఎం బృందం పరిశీలించింది ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ టిడ్కో గృహాల వద్ద మౌలిక వసతులు ఏర్పాటుచేసిన రెండు పూటలా మంచినీరు సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి వాసుదేవరావు, ఎం వైకుంఠరావు, కె కృష్ణ, డి నాగు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు భరోసా పింఛన్

ఆకివీడు: వృద్ధులకు ప్రతినెలా పింఛన్ అందించడంతో వారి జీవిత భరోసా కల్పించినట్లు అయ్యిందని ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు చెప్పారు. స్థానిక నగర పంచాయతీలోని 20వ వార్డులో కొత్త పింఛన్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులను వలంటీర్ల ద్వారా గుర్తించి, ఆన్‌లైన్ ద్వారా ప్రతీ ఆరునెలలకొకసారి కొత్త పింఛన్లు పంపిణీ చేయడం ప్రభుత్వ పారదర్శక విధానానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ పుప్పాల పండు, వార్డు కౌన్సిలర్ మోటుపల్లి కుమారి, మాదివాడ దేవస్థానముల చైర్మన్లు మోటుపల్లి రాజు, గునుకుల కొండయ్య, ఆర్బీకే చైర్మన్ కేశిరెడ్డి దుర్గారావు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

భీమవరం అర్బన్: ఎంతోమంది ప్రమాదాల్లో క్షతగాత్రులై కళ్లు కోల్పోయి అంధ జీవితాన్ని గడుపుతున్నారని వారికి మరణాంతరం నేత్ర దానం చేస్తే ఎంతో పుణ్యమని వైద్యాధికారిని డాక్టర్ సీహెచ్ ధనలక్ష్మి అన్నారు. భీమవరం మండలంలోని గొల్లవానితిప్ప గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనలక్ష్మి మాట్లాడుతూ నేత్రదాన ప్రాముఖ్యతను తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, వైద్య సిబ్బంది నేత్రదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి రామకృష్ణ, డీహెచ్‌ఎస్ యు.పుష్ప, ఎంపీహెచ్‌ఈవో కె.అప్పారావు, సీహెచ్‌వో శిరీష, ఎం.మంజుష, శ్రీధర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడే సమాజానికి దిక్సూచి



ఉండి: మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సత్కరిస్తున్న నాయకులు



భీమవరం: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్కారం పొందిన ఉపాధ్యాయులు



వీరవాసరం: వీరవాసరంలో సత్కారం పొందిన ఉపాధ్యాయులు

ఉండి: ఉపాధ్యాయులే సమాజాన్ని ముందుకు నడిపించే దిక్సూచిలని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు రణస్తుల కనకదుర్గ మహంకాళి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈఓ బి.జ్యోతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎం శివరామరాజు(ఎస్‌జీస్పెషల్ ఎంపీపీ ఉండి), బి.వెంకటఉమాదేవి(ఎంపీపీ స్పెషల్ యండగండి), డి.కుమారస్వామి(ఎంపీపీ స్పెషల్,చినపుల్లేరు), ఆర్.అన్నమ్మ(ఎంపీపీ స్పెషల్,మహదేవపట్నం), కె.శ్రీలక్ష్మి(ఎంపీపీ మెయిన్,ఆరేడు), డి.రాజేష్(వెంకట్రాజపురం ,పాములపర్రు), జి.వినయలక్ష్మీ(రామరాజపురం), వామనమూర్తి,శేషయ్య, లెనిన్, జి.లక్ష్మి,సురేఖ, ఉషారాణి, శ్రీనివాస్, తేజ, సీఆర్‌పీలు సుభాషిణీ, దుర్గాప్రసాద్, ఎ.రవీంద్రలను ప్రజాప్రతినిధులు,అధికారులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ పోతుమూరి లక్ష్మీ సునంద ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సమాజాన్ని ఉన్నతంగా ముందుకు నడిపించేది ఉపాధ్యాయులేనని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఎంపీడీఓ ఏవీ అప్పారావు, ఉపాధ్యాయ నాయకులు కేవీఎస్ రామాంజనేయులు, వీఎస్పీ శ్రీనివాస్, కేసీహెచ్ సాయిరాం పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో:

ఉండి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చెరుకువాడ జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గాదిరాజు వెంకటరామకృష్ణంరాజు, దాసరి లక్ష్మిలను క్లబ్ తరపున అధ్యక్ష, కార్యదర్శులు వేగేశ్న అనంతలక్ష్మి, కన్నెగంటి రూత్‌కళ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు గాదిరాజు రంగరాజు, రుద్రరాజు నరసరాజు, కూనపరాజు రామరాజు, సత్తి బ్రహ్మారెడ్డి, గొట్టుముక్కల రాము, కలిదిండి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

పాండువ్వలో

పాండువ్వలో కులవివక్ష పోరాట సమితి మండల కార్యదర్శి మాదాసి గోపీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అరివెల్లి బలరాముడు, దవిలి అప్పన్న, ఎస్.గంగయ్య, ఎం .శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో

సాక్షి, భీమవరం: గురుపూజోత్సవం సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉత్తమ ఉపాధ్యాయులను ఆర్యవైశ్య వర్తక సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధి విస్తరణ కమిటీ కన్వీనర్ సాగిరాజు జానకిరామరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎం ఆర్‌రాజు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఉపాధ్యాయులు నడవన నాగేశ్వరరావు (విస్సాకోడేరు), కాకర్ల రాజేశ్వరి (ఆకివీడు), రూబీవీ మురళీకృష్ణ,కూనపురాజు మాధవి, జీపీసీ శేఖర్‌రాజు, డీవీఎస్ చంద్రాజిలను సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు బుద్ధరాజు వెంకటపతిరాజు, కారుమూరి బాబు, ఇందుకూరి ప్రసాదరాజు, అల్లూరి నర్సింహారాజు, చేకూరి ఝాన్సీ, అల్లు శ్రీనివాసులు పాల్గొన్నారు.

మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్‌డే వేడుక....

పట్టణంలోని మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో డీఎన్నార్ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేసిన కలిదిండి కృష్ణంరాజును సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు మాట్లాడుతూ అక్షరజ్ఞానంతో విద్యార్థుల జీవితాల్లో వెగులు నింపుతున్న మహోన్నతులు ఉపాధ్యాయులున్నారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్, కోట్ల నాని, గుండు సుమూర్తి, సుధీర్, జులూరి రాజా, సంకా బాబు, చవ్వా శ్రీనివాససుబ్బరావు తదితరులు పాల్గొన్నారు. డీఎన్నార్ లా కళాశాలలో టీచర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కో-ఆర్డినేటర్ ఎంవీ కృష్ణంరాజు, ప్రిన్సిపాల్ రఘురామ్, చెల్లబోయిన రంగారావు, భాస్కరరావు, చిత్రభాను, వాణి, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

విస్సాకోడేరులో..

పాలకోడేరు: తల్లిదండ్రులు జన్మ నిస్తే, ఉపాధ్యాయులు జీవితాన్ని ఇస్తారని, అందుకే ఉపాధ్యాయులను గౌరవించడం నేర్చుకోవాలని విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ అన్నారు. విస్సాకోడేరు సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీరవాసరంలో..

వీరవాసరం: మండల వ్యాప్తంగా మంగళవారం ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల్లో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వీరవాసరంతో పాటు రాయకుదురు ,కొణితివాడ, అండలూరు, మత్స్యపురి, తోలేరు, దోసనపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు ఆయా గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోనూ, ప్రైవేట్ పాఠశాలలను ఉపాధ్యాయ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా తరగతుల్లో పాఠ్యాంశాలు బోధించారు. అలాగే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జి.నాగమల్లేశ్వరరావు, జి.రాజశేఖర్‌లను మండల ఉపాధ్యాయులు, ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో కె.శ్రీనివాసరావు, గెద్దం భారతి, గుబ్బల సత్యనారాయణ, గెద్దం భాస్కరరావు, చికెలే మంగతాయారు, బీసెట్టి లక్ష్మీ, కాయల వీరస్వామి, అంగర వేణు తదితరులు పాల్గొన్నారు.

కొమరాడలో..

భీమవరం అర్బన్: పాఠశాలలో ఒక తరగతి గదిలోని 100 విద్యార్థులలో డాక్టర్స్, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, న్యాయవాదులు, వివిధ రంగాలలో విద్యార్థులను ఉన్నతులుగా గురువులే తీర్చి దిద్దుతారని సర్పంచ్ రాట్నాల రామకృష్ణ స్వామి అన్నారు. మండలంలోని కొమరాడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాట్నాల రామకృష్ణ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు మాస్టారు చెప్పిన బోధనలు, మంచివిషయాలను వింటే భవిష్యత్తులో వృద్ధిలోకి వస్తారన్నారు. అనంతరం తనకు విద్యాబుద్ధులు నేర్పిన జక్కంశెట్టి కృష్ణమూర్తి మాస్టార్‌ని ఘనంగా సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శివకేశవ స్వామి దేవస్థానం ధర్మకర్త రాట్నాల రామకృష్ణ స్వామి పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు

కాళ్ల: గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి కె.నాగేశ్వరరావు, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతులమీదుగా మంగళవారం అందుకున్నారు. కాళ్ల మండలంలోని పెదఅమిరం మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.ప్రసన్న భారతి, వేంపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెల్లంకొండ నాగ మురళీ శ్రీనివాసరావు, బొండాడ జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయురాలు కె.విజయశ్రీ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్నారు.

హాఫ్ కమిటీ ఆధ్వర్యంలో

సాక్షి, భీమవరం: ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా భీమవరం హాఫ్ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం భీమవరం ముస్లిం కమిటీ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా హాఫ్ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఎంఏ వహీద్ మాట్లాడుతూ సమాజానికి ఉపాధ్యాయులు వెన్నెముక వంటి వారని, వారి వల్లే సమాజంలో విలువలతో కలిగిన విద్యార్థులు తయారవుతారని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వీవీఆర్ హనుమంతరావు, ఎస్‌కే షరీఫ్, ఎంఏ వహీద్,షేక్ బాబాజీ సాహెబ్, యు.రమేష్, కె.శ్రీనివాస్, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ సాదిక్, అబ్దుల్ అమీర్, ఎంఏ పాషా, ఎండీ ఇలియాస్‌లను ఘనంగా సన్మానించారు. హాఫ్ కమిటీ అధ్యక్షుడు ఎంఏ పాషా, ఆప్కా సిద్దిక్, మహమ్మద్ హకీమ్ బాబా, ఉపాధ్యక్షులు ఛిష్టి నాజర్ అలీ , అబ్దుల్ ఖాదర్ వలీ కోశాధికారి అదాలత్ పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

ఆకివీడు: సమాజానికి ఉత్తమ పౌరుల్ని అందించే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్‌వీ రమణ చెప్పారు. స్థానిక సుఫీ ఖాదరీ కల్యాణమండపంలో కూచంపూడి భీమరాజు, చంద్రావతి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబోధనలో మెళకువలను నేర్పుతూ విద్యార్థిలో తెలివితేటల్ని వృద్ధి చేయాలన్నారు. ఆకివీడు లయన్స్‌క్లబ్, ఆదర్శ, అభయ క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాల్లో లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ ఎంవీ సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఉన్నత శిఖరాల్ని అధిరోహించేవిధంగా విద్యాబోధన కొనసాగాలన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో అభయక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవంలో నగర పంచాయతీ వైస్‌చైర్మన్ పుప్పాల పండు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వసతులూ కల్పిస్తున్నందున మెరుగైన విద్యాబోధన, క్రమశిక్షణ వంటివాటితో ఉత్తమ పౌరులనుతయారుచేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ రవీంద్ర, ఎమ్మార్వో విజయలక్ష్మి, క్లబ్ అధ్యక్షులు ఎండీ జక్కీ పాల్గొన్నారు.

నేడు పాలకోడేరులో 'గడపగడపకు మన ప్రభుత్వం'

పాలకోడేరు: పాలకోడేరు గ్రామంలో సచివాలయం 2 పరిధిలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు) తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పీవీఎల్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన అవసరం

ఉండి: వరి సాగులో యాజమాన్య పద్ధతులపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ రామలింగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఉండి రైతు భరోసా కేంద్రంలో ఆధ్వర్యంలో ఆత్మ ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం ద్వారా రైతులకు వ్యవసాయంలో ప్రస్తుత పరిస్థితులపై అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి చేలకు వచ్చే తెగుళ్లు, వాటి సస్య రక్షణ చర్యల గురించి రైతులు వ్యవసాయాధికారుల ద్వారా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియ యువజన సంఘం ఏర్పాటు



ఆకివీడు అగ్నికుల క్షత్రియ యువజన సంఘం సభ్యులు

ఆకివీడు: విలువలను కాపాడుకుంటూ, సమసమాజం కోసం ఆధ్యాత్మికత్వాన్ని పెంపొందించే విధంగా తమ యువజన సంఘం కృషి చేస్తుందని ఆకివీడు అగ్నికుల క్షత్రియ యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు వల్లభుని నాగరాజు, కారాడి వెంకటేశ్వరరావు చెప్పారు. స్థానిక వనువులమ్మ అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం యువజన సంఘం నూతన కమిటీని ప్రకటించారు. కమిటీ అధ్యక్షుడుగా వల్లభుని నాగరాజు, కార్యదర్శిగా కారాడి వెంకటేశ్వరరావు, క్యాషియర్‌లుగా పొనమండ కనకరాజు, కారాడి పెద్దిరాజు, ఉపాధ్యక్షులుగా పోనాల సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా రామడి నర్సింహా స్వామి, కమిటీ సభ్యులుగా బొడ్డురాజేష్, బసవని శ్రీను, కొల్లటి సత్తిబాబు, బర్రెనాగరాజు, పొనమండ సత్యనారాయణ ఎంపికయ్యారు. నూతన కమిటీ పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.